# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 16 జనవరి, 2025 | పేజీలు : 06


## చిన్న కొరుపోలులో ముగ్గుల పోటీలు



ప్రజాపక్షం/నెక్కొండ :భోగి సంక్రాంతి కనుమ పండుగ పురస్కరించుకుని వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చిన్న కొరుపోలులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలకు రంగవల్లుల (ముగ్గు) పోటీలు నిర్వహించారు. మన పూర్వీకుల మన సంప్రదాయాలను విస్మరించకుండా ఉండాలని మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించామని పండుగ అంటే ఎలా ఉంటుందో మహిళల ముగ్గులను చూశాక అర్థమయ్యేలా ఉందని వారన్నారు. న్యాయమే నేతలు ఎంపిక చేసిన విజేతలకు నేతలు బహుమతులు అందించారు. జర్నలిస్ట్ పబ్బతి సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల వేణుగోపాల్, గంగా పూరి చంద్రమౌళి, కొయ్యడ ఐలయ్య, కొయ్యడ రాజు, పులి రాజు, ఆత్మకూరు శ్రీనివాస్, గంగపురి రాము, తొగరు రాజు, లింగాల మల్లేష్, కులుసోత్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### ‘పేరుగొప్ప.. ఊరు దిబ్బ’ గ్రేటర్ వరంగల్!
## నగర ప్రజల నరకయాతన



2లో

ఒక వైపు ట్రాఫిక్, మరో వైపు చెత్తమయం అధ్వానంగా మారిన పారిశుధ్య నిర్వహణ కమిషనర్, మేయర్ పనితీరుపై అసంతృప్తి

### ఘనంగా సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ స్థాయి
## క్రికెట్ పోటీలు



ప్రజాపక్షం/కాజపేట : 76 వ ఘనతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సౌత్ సెంట్రల్ రైల్వే ఇనిస్ట్యూట్ జనరల్ కాజీపేట కమిటీ ఆధ్వర్యంలో క్రీడల పోటీలను నేడు ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా నేడు కాజీపేట రైల్వే స్టేడియంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ స్థాయి క్రికెట్ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రైల్వే జనరల్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ ప్రశాంత్ కృష్ణ సాయి హాజరై పోటీలను ప్రారంభించారు. ఇందులో భాగంగా ఆలేరు ఇంజనీరింగ్ జట్టు అమీగోస్ లోకో పైలట్ జట్టుల మధ్యలో పోటీని నిర్వహించడం జరిగింది. సీనియర్ డీఈఈ కాజీపేటతరువాయి 2లో

## ఎల్లమ్మ తల్లికి పూజలు:ఎర్రబెల్లి



ప్రజాపక్షం/పాలకుర్తి: మండలంలోని బమ్మెర గ్రామ శివారులో ప్రతి ఏటా జరిగే ఆలేటి ఎల్లవ్వ జాతరలో బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఆలయ అభివద్ధికి తనవంతు కృషి చేశానన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల పార్టి అధ్యక్షుడు పి నవీన్, నాయకులు జరుపుల బాలు నాయక్, అశోక్‌రెడ్డి, యాకూబ్, పాము శ్రీను, కళింగరావు, వేణు, నాగమల్లు, శంకరయ్య, యాకయ్య, తదితరులుతతన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు





దేవదాయ ,ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

ప్రజాఫక్షం /సంగారెడ్డి ప్రతినిధి: ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా సమర్థవంతంగా కార్యాచరణను అమలు చేయాలని అటవీ, పర్యావరణ ,దేవదాయ ,దర్మాదాయ శాఖమాత్యులు ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జీ మంత్రి కొండా సురేఖ కలెక్టర్లను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే పరమావదిగా ఈ నెల 26 నుంచి అమలు చేయనున్న నూతన 0పథకాలను నిబద్ధతతో అమలు చేసి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని మంత్రి సురేఖ సూచించారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 26 జనవరి ,2025నాటికి 75 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ, ఆత్మీయ భరోసా నూతన రేషన్ కార్డుల మంజూరు ఇందిరమ్మ ఇండ్ల కేటియింపు పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు నిర్ణయించింది. ఈ నేపథ్యంలో మంత్రి సురేఖ సంగారెడ్డి మెదక్, సిద్దిపేట, జిల్లాల కలెక్టర్లు, వల్లూరు క్రాంతి రాహుల్ రాజ్, మిక్కిలినేని మను చౌదరిలతో ఢీల్లీ నుంచి గూగుల్ మీట్ ద్వారా సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. రైతు భరోసా, ఇందిరమ్మ, ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కా ర్డుల మంజూరు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు సంబందించిన పథకా ల అమలు విధి విదానాలను లబ్దిదారులకు ఎంపిక క్షేత్ర స్థాయిలో తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలపై మంత్రి సురేఖ కలెక్టర్లతో చర్చించారు. రాజకీయ ప్రమేయం లేకుండా మానవతా దృక్పథంతో పథకాల ప్రయోజనాలు పేద ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలని తరువాయి 2లో

# నగర ప్రజల నరకయాతన

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** గ్రేటర్ వరంగల్ పాలన పట్టుతప్పుతోందా ? పారిశుధ్యం నిర్వహణ సరిగా లేక డెంగీ, మలేరియా కేసులు విజృంభిస్తున్నాయా ? శాఖల మధ్య సమన్వయం లేక నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదా ? గుంతల రోడ్లతో వాహనదారుల నడ్డి విరుగుతుందా ? అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట పడటం లేదా ? ఎన్నో ఆశలతో వచ్చిన ఆర్జీదారులకు ప్రజావాణిలో పరిష్కారం దొరకడం లేదా ? కీలకమైన కమిషనర్ బాధ్యతలు తీసుకున్నా ...సమర్థవంతమైన పాలనను నడిపించడంలో ఫెయిల్ అవుతున్నారా? అంటే నగర పౌరుల నుంచి అవుననే సమాధానం వస్తోంది.పనిలో నిబద్ధత కనిపించదు.. పారదర్శకత అసలే లేదు.. అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగా వరంగల్ నగర పౌరులకు ఇబ్బందులు తప్పడం లేదు. సకాలంలో సేవలు అందక నగర ప్రజలు సతమతవుతున్నారు. నగరంలోని మురికి కాల్వలు కంపుకొడుతున్నాయి. రోడ్లు దుమ్ములేస్తున్నాయి. ప్రజారోగ్య సిబ్బంది నిర్లక్ష్యం.. అధికారుల అలసత్వం.. యంత్రాంగంలో కొరవడిన సమన్వయ లోపంతో పాటు అధ్వానంగా పారిశుధ్యం నిర్వహణ లోపంతో వరంగల్ సిటీ చెత్తకు నిలయంగా మారుతోంది. వరంగల్ నగర పాలక సంస్థ పరిధిలో 66 డివిజన్లు ఉండగా మొత్తం 2.55 లక్షల కుటుంబాలు ఉన్నాయి. మహనగర వ్యాప్తంగా ఇంటింటా చెత్త సేకరణ లక్ష్యాలను ఛేదించడంలో బల్దియా పూర్తిగా విఫలమైందని ప్రజలు ఆరోపిస్తున్నారు. చెత్త సేకరణ విషయంలో అధికారులు, సిబ్బంది వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఎవరి వారు యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. తొలినాళ్లలో చూపిన చొరవను కమిషనర్ నుంచి కిందిస్థాయి శానిటేషన్ సిబ్బంది ప్రస్తుతం చూపడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

**క్షేత్రస్థాయి తనిఖీలు ఎక్కడా..?**

ప్రజలతో నేరుగా సంబంధాలు కలిగిన కీలకమైన శాఖలో మేయర్, కమిషనర్ సమస్యలపై క్షేత్రస్థాయి తనిఖీలు చేయకపోవడం, గతంలో లేని విధంగా రహదారులపై గుంతలు, అన్ని శాఖలతో సమన్వయ సమావేశాలు, పారిశుధ్యం, ప్రజా సమస్యలతో పాటు చివరకు ప్రజావాణి సమస్యలతో భరోసా కల్పించడంలో విఫలమయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**సంస్కరణలపై దృష్టి ఏదీ..?**

కొత్త ప్రాజెక్టులు, సంస్కరణలపై దృష్టి సారించిన పరిస్థితులు లేవు. ఉన్న వాటితోనే నెట్టుకొస్తున్నారే తప్ప కొత్త ఆలోచనలకు నాంది పడటం లేదు. నగరంలోని చాలా పార్కుల్లో మౌలిక వసతులు లేవని వాకర్లు చెప్పినా వాటిని పరిష్కరించన దాఖలాలు లేవు. క్షేత్రస్థాయి పర్యటనలు నామమాత్రంగానే ఉండటంతో ఫీల్డ్‌లో ఉండే అధికారులు, సిబ్బందిలో ఏ మాత్రం మార్పు రావడం లేదు. దీంతో క్షేత్రస్థాయిలో సమస్యలు యథా విధిగానే ఉంటున్నాయి. వర్షాలకు ఏర్పడిన గుంతలను వెంటనే పూడ్చివేయాలని చెప్పినా, గుంతలమయంగా నగరం దర్శనమిస్తున్నది. నాలా పూడికతీత, నగర యాక్షన్ ప్లాన్ అమలుపై పర్యవేక్షణ లేదు. వైరల్ ఫీవర్ నివారణ విషయంలో విఫలమయ్యారనే విమర్శలు ఉన్నాయి. అభివృద్ధి పనులు పూర్తిగా కుటుపడ్డాయి. స్మార్ట్ సిటీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులను ప్రారంభించి ఆరేళ్ల గడిచిన ఈ పనులు సాగుతూ..ఆగుతూ కొనసాగుతుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బల్దియా ఇంజనీర్ల నిర్లక్ష్యం, కాంట్రాక్టు సంస్థ నిర్వాహకుల అలసత్వంతో పనులు ఏళ్లు గడిచినా పూర్తి కావడం లేదు.

**మొక్కుబడిగా ఫాగింగ్..**

గ్రేటర్ వరంగల్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారి దోమలు స్వైర విహారం చేస్తున్నా.. అధికారులు, పాలకవర్గం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోంది. ఫాగింగ్ నిర్వహన ప్రక్రియ పడకేసి దోమలు వ్యాప్తి చెందుతున్నా.. నివారణ పూర్తిస్థాయిలో జరగడం లేదు. దీంతో ప్రజలు దోమ కాటుకు గురై నానా అవస్థలు పడుతున్నారు. ఫాగింగ్ నిర్వహణలో తప్పుడు లెక్కలతో పాటు రోజు వినియోగించే డీజిల్‌తో సైతం అవినీతి జరుగుతున్నట్లు గుసగుసలు వినపడుతున్నాయి. అయితే రెండు డివిజన్లకు ఒక ఫాగింగ్ మిషన్ ఉన్నప్పటికి ఫాగింగ్ చేయడం లేదని ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయి. పక్షం రోజులకోసారి కూడా ఫాగింగ్ మిషన్ కాలనీల్లోకి రావడం లేదని పలు కాలనీల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దోమల విజృంభణ వల్ల రోగాల బారినపడి అస్పత్రుల చుట్టూ తిరగాల్సి వస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అంతేలేని అక్రమ నిర్మాణాలు..!**

అనధికార, అక్రమ నిర్మాణాల విషయంలో నగర ప్రణాళిక విభాగం అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ కొరవడింది. అనుమతులు రెండు అంతస్తులు తీసుకుని మూడు, నాలుగు అంతస్తులు వేసిన భవనాలు లెక్కలేనన్ని ఉన్నాయి. ఇవన్నీ చూసిచూడనట్లు అధికారులు, సిబ్బంది మాముళ్ల మత్తులో ఉన్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాగే పన్నుల విభాగంలో అవినీతి మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోందని చెప్పుకుంటున్నారు. ఆస్తి పన్ను, ఇంటి నంబర్ల కేటాయింపు, పేరు మార్పిడి విషయాల్లో అధికారులు, సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. కాగా, గ్రేటర్ ప్రజారోగ్య విభాగంలో అవినీతి జబ్బు పట్టింది. మూమ్ముళ్లు ముట్టజెప్తే ఇక్కడ సాధ్యం కానీ పనంటూ లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలా బల్దియాలోని పలు విభాగాల్లో ఇష్టారాజ్యంగా వ్యవహరించడంలో ఆదాయానికి భారీగా గండి పడుతుంది. ఇప్పటికైనా బల్దియాలో జరుగుతున్న అవినీతిని మేయర్, కమిషనర్ అరికట్టాలని, సమస్యలు పరిష్కరించాలని నగర పౌరులు కోరుతున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి సురేఖ అధికారులను అదేశించారు. ఈ దిశగా ప్రభుత్వ పరంగా సంపూర్ణ సహకారం అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. భూభారతి పోర్టల్ లో నమోదైన పట్టాదారులు మాత్రమే రైతు భరోసా పథకం కింద అందించే ఆర్థిక సహాయానికి అర్హులని మంత్రి సురేఖ కలెక్టర్లకు స్పష్టంచేశారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా అందేలా కఠినంగ విధివిదానాలను అమలు చేయాలని నిర్దేశించారు, రియల్, భూములు, న్యాలా కన్వర్ట్ అయిన భూములు ,లేఔట్ భూములకు మైనింగ్ భూములకు ,గోదాములు, ఫంక్షన్ హాళ్లు నిర్మించిన భూములు తదితర భూములకు ఈ పథకం వర్తించదని స్పష్టం చేశారు. జిల్లా ,మండల స్థాయిలో ఈ పథకం అమలుకు నోడల ఆపీసర్లు సేవల వినియోగించుకోవాలని సూచించారు. తమ భూములకు సంబందించిన వివరాలను రైతుల నుంచి డిక్లరేషన తీసుకుంటే భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఉంటుందని ఈ దిశగా ఆలోచన చేయాలని మంత్రి సురేఖ కలెక్టర్లకు సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలుకు కుటుంబాన్ని యూనిట్ తీసుకుంటుకున్నట్లు మంత్రి కలెక్టర్లకు తెలిపారు. ఈ పథకం కింద భూమి లేని పేద వ్యవసాయ కూలీ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందివనున్నట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం ఉపాధి హామీ కింద కనీసం 20 రోజులు పనిచేసిన వారు లబ్దిదారులకు గుర్తించబడతారని తెలిపారు. గ్రామ సభలను నిర్వహించి మార్గదర్శకాల అనుగుణంగా లబ్దిదారులను గుర్తించాలని సూచించారు. ఆయా జిల్లాలోని జాబ్ కార్డులను వివరాలను మంత్రి సురేఖ ఆరా తీశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో భాగంగా అమలు చేస్తున్న విధివిధానాలను మంత్రి సురేఖ కలెక్టర్లతో చర్చించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల యాప్, ద్వారా గుర్తించిన వారిలో అత్యంత నిరుపేదలుగా గుర్తించిన వారికి మొదటి ప్రాదాన్యత ను ఇవ్వాలని సూచించారు. గ్రామ సభలు మన్సిపాలిటీలు కార్పోరేషన్లలోని వార్డుల్లో అర్హుల జాబితాల రూపకల్పన మంత్రి సురేఖ కలెక్టర్లను ఆరా తీశారు. జనవరి 26 నాటికి లబ్దిదారుల జాబితా వెల్లడించే విధంగా సన్నద్ధంగా ఉండాలని సూచించారు. ఇందిరమ్మ, కమిటీలతో సంప్రదించి లబ్దిదారులకు ఎంపిక పూర్త పారదర్శకతతో జరిగేలా కార్యాచరణను అమలు చేయాలని కలెక్టర్లను మంత్రి నిర్దేశించారు. గతంలో అమలు చేసిన మార్గదర్శకాల మేరకు రేషన్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు. ఒక వ్యక్తికి ఒకే చోట రేషన్ కార్డు ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు వన్ రేషన్ కార్డు వన్ స్టేట్‌గా రేషన్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టాలని సూచించారు. నిరుపేద వర్గాలకు రేషన్‌కార్డుల ద్వారా అందించే ప్రయోజనాలు వారి కుటుంబాలను నిలబెడతాయని ఈ విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు కావాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు. కొత్తగా అమలు చేయనున్న పథకాలను సంబందించి ఎమ్మెల్యేలు హరీష్‌రావు, సునీతా లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ శేరి సుబాష్‌రెడ్డి తదితర ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సురేఖ సమాదానమిచ్చారు. పథకాలు అమలు నిరంతర ప్రక్రియను అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల ప్రయోజనాలు దక్కుతాయని మంత్రి సురేఖ వారికి స్పష్టం చేశారు. నూతన పథకాల అమలుకు సంబందించి మండల స్థాయి లో గ్రివెన్స్ సెల్ ఏర్పాటు చేసి ప్రజల సందేహాలను తీర్చాలని మంత్రి కలెక్టర్లక సూచించారు. నియోజకవర్గాల స్థాయిలో వాట్సప్ గ్రూపుల ఏర్పాటు చేసి తనను చేర్చాలని దీంతో పథకాల అమలు తీరును తెలుసుకోవడానికి తనకు అవకాశముంటుందని మంత్రి సురేఖ ప్రజాప్రతినిధులకు కోరారు. సర్వసన్నద్ధంగా ఉండి జనవరి 26 నుంచి నూతన పథకాల అమలులో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా అత్యుత్తమ పనితీరును కనబర్చాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు. నిర్లక్ష్యం వహించినట్లు తన దృష్టి కి వస్తే కఠిన చర్యలు వెనుకాడనని మంత్రి సురేఖ హెచ్చరించారు. అతి త్వరలో మరో మీటింగ్ ద్వార నూతన పథకాల అమలు పై కూలను కుషంగా చర్చిస్తామని మంత్రి సురేఖ తెలిపారు. ఈ వీడియో సమీక్ష సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లాకు పలువురు ఎమ్మల్సీలు, ఎమ్మెల్యేలు ,ప్రజాప్రతినిధులు ,ఉమ్మడి మెదక్, జిల్లా నోడల్ ఆపీసర్ వారిచందన అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ మాదురి పిడి డిఆర్డీ జ్యోతి జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, పిడి హౌసింగ్ చలపతిరావు, రెవెన్యూ డివిజనల్ అధికారులు సంబందిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారులకు ముగ్గుల పోటీలు

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** మండల కేంద్రంలోని రాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో సంక్రాంతి సందర్భంగా చిన్నారులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలైన చైతన్య మొదటి, శ్రీవాణి రెండో, అస్మిక మూడో బహుమతి గెలుపొందారు. 15 మంది చిన్నారులకు కన్సోలేషన్ బహుమతులు అందచేశారు. అలాగే చిన్న పిల్లలకు గాలిపటాలను దేవాలయం నుంచి గాలిపటాలను అందచేశారు. కాగా ముగ్గుల పోటీ బహుమతులను శ్రీసాయిరాం వెటర్నరీ మెడికల్ షాపు యజమాని వేల్పుల రమేశ్ యాదవ్ అందచేయగా ఆలయ ఛైర్మన్ కందుకూరి చంద్రమోహన్ శాలువాతో సత్కరించారు.

## ఘనంగా సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ స్థాయి క్రికెట్ పోటీలు

(మొదటి పేజీ తరువాయి)

రైల్వే ఇన్స్టిట్యూట్ వైస్ చైర్మన్, వెంకట కుమా ర్,సీనియర్ డీఎంఈ" ప్రత్యేక అతిథులుగా ఎస్‌సీఆర్ఎంయూ జోనల్ అధ్యక్షులు: శ్రీ కాలువ శ్రీనివాస్, ఎస్‌సీఆర్ఎంయూ సికింద్రాబాద్ డివిజనల్ సెక్రెటరీ పిల్లలమర్రి రవీందర్ మొదటిగా టాస్ గెలిచిన ఆలేరు ఇంజనీరింగ్ జట్టు వారు బ్యాటింగ్ తీసుకుని ఐదు వికెట్లకు గాను 14 ఓవర్లలో 119 పరుగులు తీయగా తరువాత బ్యాటింగ్ చేసిన అమీగోస్ లోకో పైలట్ టీం 13 ఓవర్ల రెండు బార్లకు 82 పరుగులకు అందరూ అవుట్ కా గా ఆలేరు ఇంజనీరింగ్ జట్టు విజయం సాధించింది. ప్రతిరోజు ఉదయం రెండు జట్టుల మధ్య, మధ్యాహ్నం రెండు జట్టుల మధ్య క్రికెట్ పోటీలను నిర్వహిస్తు ఈనెల 25వ తేదీ వరకు నిర్వహిస్తామని, ఫైనల్ మ్యాచ్ ను 25వ తేదీ రోజు నిర్వహించి,25వ తేదీన రైల్వే జనరల్ ఇన్స్టిట్యూట్ లో బిలియెడ్స్, స్నోకర్స్, క్యారమ్స్ డబుల్ సింగిల్స్, షటిల్, వాలీబాల్, □లీబాల్ టెన్నిస్, చెస్, వీటితోపాటు మహిళలకు రంగవల్లులు, స్టార్ మహిళ గేములు, రైల్వే ఉద్యోగుల పిల్లలకు, కుటుంబ సభ్యులకు నిర్వహిస్తున్నటువంటి కల్చరల్ ఈవెంట్స్, క్విజ్,చిత్రలేఖనం, వ్యాసరచన, పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గెలుపొందిన విజేతలకు ఈనెల 26 తేదీన గణతంత్ర దినోత్సవ సందర్భంగా బహుమతుల ప్రధానోత్సవం చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో రైల్వే జనరల్ ఇన్స్టిట్యూట్ సెక్రటరీ దేవులపల్లి రాఘవేందర్, జెయింట్ సెక్రెటరీ , ఎం. రాజయ్య, కోశాధికారి, జి. రాజేశ్వరరావు, కమిటీ సభ్యులు పి. ప్రశాంత్, ధారావత్ రఘు,ఎస్. ప్ర వీణ్, రవికిరణ్, ఎస్. ప్రశాంత్ కుమార్, రైల్వే కార్మికులు పాల్గొన్నారు.

## ఆంజనేయుడికే మకర తోరణం సమర్పణ



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలోని ఆంజనేయ స్వామి విగ్రహానికి మండల కేంద్రానికి చెందిన యాట పూర్ణచందర్ స్వామివారికి మకర తోరణం బహుకరించాడు. దీంతో పంచముఖ ఆంజనేయ స్వామి మూలవిరాట్ కు కొత్త కల సంతరించుకుంది.

## దుర్గామాత హుండీ లెక్కింపు

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరుమండలంలోని సోడశపల్లి గ్రామంలో దుర్గామాత విగ్రహప్రధాతలు మామిడాల రాధికమహెందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం హుండీని లెక్కించగా దాదాపుగా 20,836 రూపాయలు వచ్చాయని మామిడాల మహెందర్‌రెడ్డి తెలిపారు. ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ సోడశపల్లి గ్రామంలో గత నవంబర్ నెలలో నూతనంగా ప్రతిష్టించడం జరిగిందని గ్రామంలో శాంతిభద్రతలు విలసిల్లి పాడిపంటలతో తులతూగుతూ చిన్నాపెద్దా అందరు ఆనందంగా జీవించాలని కోరారు కార్యక్రమంలో దుర్గామాత కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** ఒకే ఆర్థిక సంవత్సరం రైతు రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చిన సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి మండలంలోని దేవన్నపేట గ్రామానికి చెందిన 65వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాంరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. రైతుల పట్ల సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలుచేస్తూ ఒకే ఆర్థిక సంవత్సరంలో రైతు రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చి అన్ని పంటలకు బోనస్, రైతు భీమా నష్టపరిహారం ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయిందన్నారు. గులాబి, కమలం లాగా చెవిలో పువ్వులు పెట్టే వెర్రి పుష్పాలు కాదన్నారు. బీఆర్ఎస్, బీజేపీలు రైతులను దోచుకున్న చరిత్ర అని గుర్తు చేశారు. పదేళ్లలో రైతు రుణమాఫీ బీఆర్ఎస్ గుర్తుకు రాలేదా అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు అధికారంలో ఉన్న కాలంలో రైతు బంధు పేరిట చెట్లు, పుట్టలు, ఫిలిం సిటీలకు రూ. 20 వేల కోట్ల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు. ప్రజా ప్రభుత్వంలో రైతులు సంతోషంగా ఉన్నారని ప్రతిపక్షాలు విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. కాంగ్రెస్, సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శిస్తే రాష్ట్ర ప్రజలు ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరన్నారు.

# వీరభద్రుని దర్శనం కోసం బారులు తీరిన భక్తజనం

### లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు

### కిక్కిరిసిన కొత్తకొండ ఆలయ ప్రాంగణం



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. మంగళవారం సంక్రాంతి ఎడ్లబండ్లు తిరిగే కార్యక్రమాన్ని తిలకించేందుకు పలు జిల్లాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. భద్రకాళి సమేత వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం సంక్రాంతి బండ్లు తిరిగే కార్యక్రమంలో భాగంగా ఏకాదశి రుద్రాభిషేకం, క్షీరాభిషేకం, ఉత్తరాయణ, పుణ్యకాల మందు స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ఉదయం 6 గంటల నుంచి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకున్నారు. కోనేరులో స్నానమాచరించి గుమ్మడి కాయలు కోర మీసాలతో స్వామివారి సన్నిదానం చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 15న కనుమ ఉత్సవం సందర్భంగా ఆలయంలో గణపతి పూజ పుణ్యాహవచనం హారతి మంత్ర పుష్పం తదితర కార్యక్రమాలను అర్చకులు ఘనంగా నిర్వహించారు. బండ్లు తిరిగే కార్యక్రమానికి కొత్తపెల్లి నుంచి సుమారు 60పైచిలుకు ఎడ్లబండ్ల రథాలు సుందరంగా అలంకరించుకొని ఆలయానికి చేరుకొని ఆలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. వేలేరు యాదవ కులస్థుల సైతం మేకల బండ్లతో ఆలయానికి తరలివచ్చారు. కొత్తపెల్లి రథాలు వేలేరు మేకల బండ్లను చూసేందుకు భక్తులు పోటెత్తారు. భక్తులకు తాగునీరు, రవాణా, వైద్య సౌకర్యాలను కల్పించగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా కాజీపేట ఏసీపీ తిరుమల్ నేతృత్వంలో ఎల్కతుర్తి సీఐ పులి రమేశ్, ముల్కనూరు, వంగర ఎస్సైలు సాయిబాబు, దివ్య ఆధ్వర్యంలో 600 పైచిలుకు పోలీసులు బందోబస్తు నిర్వహించారు. హన్మకొండ, హుస్నాబాద్, హుజురాబాద్ ప్రాంతాల నుంచి భక్తులకు ఆర్టీసీ ద్వారా రవాణా సౌకర్యాన్ని కల్పించారు. మంగళ, బుధవారాల్లో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆలయ ఛైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, ఈవో కిషన్‌రావులతో పాటు ధర్మకర్తలు ఆలయ ప్రధాన అర్చకుడు కాంచనపల్లి రాజన్న, రాంబాబు, వీరభద్రయ్య, వినయ్‌శర్మ, రమేశ్, శ్రీకాంత్‌లతోపాటు తదితరులు పాల్గొన్నారు. బుధవారం నాగవెల్లి పుష్పయాగ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించినట్లు ఆలయ ఛైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, ఈవో కిషన్‌రావు తెలిపారు. 17న త్రిపూల స్నానం, 18న అగ్ని గుండా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## జాతరను సందర్శించిన ప్రముఖులు

కొత్తకొండ జాతరను తిలకించేందుకు రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కొత్తపల్లి గ్రామానికి చెందిన ఐపీఎస్ అధికారి సాయి కిరణ్, దేవాదాయ ధర్మదాయ శాఖ అసిస్టెంటు కమిషనర్ రామాల సునీత, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రణవ్, వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా ఎడ్లబండ్లపై స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

## కొత్తకొండను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా.. మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

ఉత్తర తెలంగణలో ప్రసిద్ధి గాంచిన కొత్తకొండ వీరభద్రస్వామి దేవస్థానాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం సంక్రాంతి బండ్లు తిరిగే కార్యక్రమం రోజున మంత్రి ఆలయానికి విచ్చేసి సాధారణ భక్తుల మాదిరిగానే క్యూలైన్‌లో నిలబడి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఉత్తర తెలంగాణలో కొత్త కొండకు ఒక సుస్థిరమైన స్థానం ఉందన్నారు. ఈ ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు అందులో భాగంగానే ఆలయ సమీపంలోని గుట్టపైకి మొదటగా రూ. 10 లక్షల వ్యయంతో మెట్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. త్వరలోనే కొత్తకొండ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఆలయ ఛైర్మన్ చంద్రశేఖర్ గుప్తా, కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు, లక్ష్మారెడ్డి, పిడిశెట్టి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతరలో పోలీసు కంట్రోల్ రూమ్

కొత్తకొండ జాతరలో భక్తులకు సీపీ ఆదేశాల మేరకు పోలీసు కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసి నిరంతర సేవలు అందించడం జరుగుతుందని ఎల్కతుర్తి సీఐ పులి రమేశ్ తెలిపారు. జాతరలో తప్పిపోయిన చిన్న పిల్లలు, వృద్ధులు జాతరలో ఏర్పాటుచేసిన పోలీసు కంట్రోల్ రూమ్ వద్దకు రాగానే వివరాలు సేకరించి మైక్ ద్వారా సమాచారం ఇచ్చి వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరుగుతుందన్నారు. ఎల్కతుర్తి మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన జక్కుల లక్ష్మి అనే వృద్ధురాలు తన కుటుంబ సభ్యులతో జాతరకు వచ్చి తప్పిపోగా పోలీసు కంట్రోల్ రూమ్ ద్వారా ఆమెను కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది. ఈ జాతరలో ఇప్పటి వరకు పోలీసు కంట్రోల్ రూమ్ ద్వారా జాతరలో తప్పిపోయిన 5 మంది పిల్లలు, 3 వృద్ధులను వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

# అన్ని శాఖలకు అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/నెక్కొండ:** తెలంగాణలో ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న పలు పథకాలపై టీం సభ్యులకు అధికారులకు అవగాహన సదస్సును వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు టీం సభ్యులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. గురువారం నుండి 39 గ్రామ పంచాయతీలో టీం సభ్యులు గ్రామాలలో నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని అందులో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇందిరమ్మ భరోసా తదితర పథకాలు త్వరలో ప్రభుత్వం అందించనున్నందున గ్రామాలలో నిజమైన అర్హత గల వారిని గుర్తించాల్సిన బాధ్యత ఈ టీం పై ఉందని టీం ఒక్కంటికి నాలుగురు సభ్యులు ఉంటారని ఒక టీం లీడర్ ఉంటారని, మొత్తం ఐదు టీములు మండల్ లలోని 39 గ్రామ పంచాయతీల్లో లబ్ధిదారులను గుర్తిస్తారని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, తహసిల్దార్ రాజ్ కుమార్ తెలిపారు. ఈ టీం ల పని విధానాన్ని ఎప్పటికప్పుడు మండల్ లెవల్ అధికారులు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, తహాసిల్దార్ వేముల రాజ్ కుమార్, మండల స్పెషల్ ఆఫీసర్, కె దామోదర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నాగరాజు, ఏఇ మిషన్ భగీరథ ఏఇ, పంచాయతీరాజ్, డిప్యూటీ తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయం సూపర్డెంట్, తదితరులు ఉంటారని వారు తెలిపారు. గ్రామాలలో ప్రజలు అధికారులకు సహకరించి నిజమైన పేదవారికి ప్రభుత్వ పథకాల అందేలా చూడాలని వారు అన్నారు.ఫోటో రైటప్

# ఘనంగా ముగ్గుల పోటీలు

**ప్రజాపక్షం/ నర్సంపేట :** డిఆర్ఆర్ ట్రస్ట్ దాసరిపల్లి ఆధ్వర్యంలో కమ్మపల్లి, దాసరిపల్లి గ్రామంలో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల కార్యక్రమంలో కమ్మ పెల్లి గ్రామం నుండి 35 మంది, దాసరపల్లి గ్రామం నుండి 20 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు డి ఆర్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. కమ్మపల్లి గ్రామం నుండి మొదటి బహుమతి కె. లలిత, రెండవ బహుమతి ఆర్. తేజస్విని, మూడవ బహుమతి భార్గవిలకు బహుమతులను అందజేశారు. దాసరి పల్లి గ్రామం నుండి మొదటి బహుమతి సుదగాని ప్రియాంక, రెండవ బహుమతి వల్లాల దివ్యవాణి, మూడవ బహుమతి బుడగొండ స్ఫూర్తి, అందుకోగా మిగతా 25 మందికి కన్సల్టేషన్ బహుమతుల ప్రధానం చేశారు. ఈ ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా కమ్మ పెల్లి నుండి కోమల భాస్కర్ రెడ్డి , గ్రామంలోని పెద్దలు, వంగ రవీందర్ ముద్దం రవి, లెక్కల మల్లేష్, భాష పైన మల్లేష్, మెరుగు శ్రీకాంత్, పెండ్యాల బిక్షపతి, వంగ మహేందర్, వంగ కొమురయ్య, సట్ల రాజేందర్, కోరే మల్లేశం, బుడగొండ బిక్షపతి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మేకల రాజేందర్ ,డిఆర్ ఆర్ ఫౌండేషన్ దాసరి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరుపాటి పరామర్శ



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,తెలంగాణ ఉద్యమకారులు కర్ర రవీందర్ రెడ్డి మాతృమూర్తి కర్ర అమృతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం వారి చిత్రపటానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి నివాళ్లు అర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం బురహాన్ పల్లి గ్రామానికి చెందిన దొమ్మటి మౌనిక ఇటీవల గుండె పోటు తో మరణించగా మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి సురేందర్ రాథోడ్,ఫౌండేషన్ ప్రతినిధులు, మండల పార్టీ నాయకులు లేతకుల మధుకర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, గొల్లపల్లి రమేష్, గుండాల రవీందర్, తాళ్లపల్లి కుమార్, దొమ్మటి అంజయ్య,బాల యాదయ్య,కప్పల రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకే సంక్షేమ పథకాలు



**ప్రజాపక్షం/రాయపర్తి :** అర్హులకే సంక్షేమ పథకాలు అందేలా చూడాలని మండల స్పెషల్ ఆఫీసర్ ఏ నాగమణి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మండలంలో ఈనెల 16 నుండి 20 వరకు ఫీల్డ్ లెవల్ లొ వెరిఫికేషన్ జరుతుందని 21 నుండి 25 వరకు రెవెన్యూ గ్రామాల వారీగా సభలు నిర్వహించి గ్రామ సభలో లబ్ధిదారుల ఎంపిక వివరాలను తెలియపరచడం జరుగుతుందని అన్నారు. పథకాల ఎంపిక కోసం 8 టీమ్స్ ను ఏర్పాటు జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జి కిషన్, తహసిల్దార్ ఎం శ్రీనివాస్, ఎంపీఓ కూచన ప్రకాష్, ఏవో వీరభద్రం, ఏఈలు శ్రీ ప్రియ, అనుష, వెటర్నరీ డా।। శ్రుతి, డా।। సుదారాణి, ఏపీవో కుమార్ గౌడ్, ఈసీ ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శిలు, వ్యవసాయ విస్తరణ అధికారులు, పిల్డ్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

# అన్నంపల్లి గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి

### జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసే గ్రామ పంచాయతీలో భాగంగా ములుగు మండలంలోని అన్నంపల్లి గ్రామాన్ని కూడా కొత్త గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని ములుగు జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అన్నారు. బుధవారం అన్నంపల్లి గ్రామంలో స్థానిక ప్రజలతో కలిసి గోవింద్ నాయక్ మాట్లాడుతూ అన్నంపల్లి గ్రామం ఇంతకు ముందు జగ్గన్నపేట గ్రామ పరిధిలో ఉందని, దాదాపుగా 530 జనాభా 360 ఓటర్లతో కలిగి ఉంటుంది. ములుగు పట్టణానికి సుమారుగా 4 కిలోమీటర్లు, జగ్గన్నపేట గ్రామానికి సుమారుగా 5 కిలోమీటర్ల దూరంలో ఉంటుందన్నారు. గ్రామాల్లోని ప్రజలు గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్ళాలంటే దూరం వెళ్లే పరిస్థితి లేదని, రేషన్ తీసుకోవాలంటే ఇబ్బంది ఉందని, గ్రామ పంచాయతీ అధికారులు సమావేశం జరిగిన సకాలంలో సమాచారం అందక అందిన కూడా సకాలంలో చేరుకోలేకపోతున్నామని దీనివలన ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు కూడా నష్టపోయే పరిస్థితి ఉందని, అన్నంపల్లి గ్రామానికి గ్రామ పంచాయతీగా అయ్యేటు వంటి అన్ని విధాలుగా అర్హతలు ఉన్నాయని కొద్ది రోజుల క్రితం ప్రభుత్వం కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేస్తున్నారని అందులో మొదటగా అన్నంపల్లి గ్రామానికి కూడా నూతన గ్రామ పంచాయతీగా చేస్తున్నామని మరల క్రొతగా తెరపైకి చిన్న గుంటూరుపల్లి గ్రామాన్ని పంచాయతీగా చేస్తున్నామని అనడంతో గ్రామంలోని ప్రజలు అన్నంపల్లిని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని స్థానిక మంత్రి సీతక్క, గ్రామీణ పంచాయతీరాజ్ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తుండగా అన్నంపెల్లిని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేస్తారని ఆశాభావంతో ఉన్నారన్నారు. 100 శాతం గిరిజన జనాభా కలిగిన అన్నంపల్లి గ్రామాన్ని నూతన పంచాయతీగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గ్రామంలోని విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులను అందరిని కలుపుకొని అన్నంపెల్లిని నూతన గ్రామ పంచాయతీగా ప్రకటించే కార్యాచరణ తయారు చేసుకొని ముందుకెళ్తామన్నారు.

## విజేతలకు బహుమతులను అందజేసిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** సంక్రాంతి పండుగ సందర్భంగా హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం కనుమ పండుగ సందర్భంగా జెడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రాజారాంమోహన్ రెడ్డి దంపతులు ముఖ్య అతిథిగా పాల్గొని ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, ఏఎంసీ చైర్మన్ నల్ల అండాలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వడ్లకొండ తార, నాయకులు నాగరాజు, సృజన్, గణేష్, రసూల్, ధర్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాల సాధకులకు పెద్ది సన్మానం

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో నూతనంగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారిని దేవరుప్పుల పీఏసీఎస్ డైరక్టర్ పెద్ది కృష్ణమూర్తిగౌడ్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారు ఎరుకల క్రాంతి, కారుపోతుల నరేష్, ఎండీ కాజా, తోటకూరి మమత, చిలుకూరి సుకన్య, తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న జాతర

### మల్లన్నను దర్శించుకున్న డిఎస్‌పి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినాన బంజర మల్లన్న జాతర మండలంలోని పెద్దమడూరు గ్రామ జోగు బ్రదర్స్ ఆధ్వర్యంలో జాతరను నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా డీఎస్పీ సందర్శించి మల్లన్నకు మొక్కులు తీర్చుకున్నారు. జాతరలో అధికారులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీటి వసతి, విద్యుత్, లైటింగ్, తదితర ఏర్పాట్లు పూర్తి చేశారు. అనంతరం ఎస్ఐ సృజన్‌కుమార్ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తును నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఏనుగుపై అయ్యప్ప స్వామి స్వర్ణాభరాల ఊరేగింపు

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** మకర సంక్రాంతి పండుగ పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా కేంద్రంలో శ్రీ మణికంఠ అయ్యప్ప ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సాహితా రాము గురుస్వామి ఆధ్వర్యంలో ఏనుగు అంబారిపై అయ్యప్ప స్వామి స్వర్ణాభరణాల ఊరేగింపు మహోత్సవం అంగరంగా వైభవంగా నిర్వహించారు.బుదవారం సంజీవ్ నగర్ ,హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపును జ్యోతిర్వాస్తు ,విధ్యాపీఠం, డా.మహేశ్వర శర్మ ,సిద్ధాంతి ప్రారంభించారు. ఊరేగింపును పాత బస్టాండ్ శ్రీనవరత్నాలయ దేవస్థానం వరకు కేరళ వాయిద్యాలు ,మహిళల కోలాటం, అయ్యప్ప స్వాముల ఆటపాటలతో వైభవంగా జరిగిన ఊరేగింపు మహోత్సవంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, జగ్గారెడ్డి, గౌరవ అధ్యక్షుడు జయప్రకాశ్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ ,కోశాధికారి విశ్వనాథరావు, ఆలయ కమిటీ సభ్యులు గురు స్వాములు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

# ఆటలతో మానసిక ఉల్లాసం పెరుగుతుంది



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** ఆటలకు మానసిక ఉల్లాసం పెరుగుతుంది. నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి పేర్కొన్నారు. గ్రామాల్లో మత్తు పదార్థాల విక్రయాలు పెరిగాయని దీంతో గ్రామీణ యువకులు కూడా మత్తు పదార్థాలకు అలవాటు పడి చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని తెలిపారు. బుధవారం కౌడిపల్లి మండలం బుజిరంపేటలో సంక్రాంతి పండగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆవుల రాజిరెడ్డి హాజరై బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి కౌడిపల్లి గోపాల్ టీంకు రూ.10 వేల నగదు బహుమతి, ద్వితీయ బహుమతి రూ. 5వేలు ప్రధానం చేశారు. ఆటలతో స్నేహభావం పెరగడంతో పాటు శరీర దారుడ్యం పెరుగుతుందన్నారు. అనంతరం ధర్మసాగర్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద సీఎం ఆర్ఎఫ్, ఎల్ఓసి చెక్కులు అందజేశారు. కన్నారం గ్రామానికి చెందిన తలారి సత్యమ్మకు రూ.5 లక్షల ఎల్ఓసి చెక్కు అందజేయగా, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బాధితులకు రూ.8 లక్షల విలువగల 20 సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ నగర్ పిఏసిఎస్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు రఘు పటేల్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, రాములు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోచయ్య, శ్రీకాంత్, వెంకటేశం గౌడ్, సత్యనారాయణ, ఫారుక్ తదితరులున్నారు.

# కొడకండ్లలో ఘనంగా ముత్యాల ముగ్గుల పోటీలు



**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండల కేంద్రంలో హనుమాండ్ల ఝాన్సి రాజేందర్‌రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్న మహిళలు తమ ప్రతిభను ప్రదర్శించారు. సాంప్రదాయ ఆచారాలను, కళాత్మక నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సాహించాలనే లక్ష్యంతో ఈ పోటీలను నిర్వహించడం జరిగింది. అనంతరం విజేతలకు ఎమ్మెల్యే యశ్వినిరెడ్డి రాజారాంమోహన్‌రెడ్డి దంపతులు చేతుల మీదుగా బహుమతులను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ కళారూపాల సంరక్షణ ముత్యాల ముగ్గుల వంటి భారతీయ సంప్రదాయ కళల ప్రాధాన్యతను గుర్తించి భవిష్యత్ తరాలకు అవగాహన కల్పించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమన్నారు. సమాజ సేవలో హనుమాండ్ల ఝాన్సిరాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట చేస్తున్న ఈ ప్రయత్నం ఇతరులకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి కబడ్డీ పోటీల నిర్వహణ



**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండలంలోని హక్యతండా గ్రామానికి చెందిన నవ బంజారా యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా 13, 14, 15వ తేదీలలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. క్రీడలను ముగిసిన అనంతరం విజేతలకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ పోటీలలో మొదటి బహుమతి షీల్డ్, (రూ.10,116) కొడకండ్ల గెలుచుకోగా రెండవ బహుమతి (రూ.8,016), షీల్డ్‌ని హస్సేన్ తండా టీం, మూడవ బహుమతి షీల్డ్, (రూ.5,016)లను కర్నాల టీం, నాలుగవ బహుమతి షీల్డ్, (రూ.2,016)లను హక్యతండాకు చెందిన టీంలు గెలుచుకున్నాయి. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు భూక్య చంద్రు, భూక్య యాకు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేయాలి




**ప్రజాపక్షం/వేలేరు :** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు అమలు చేసేందుకుగాను మండలంలోని వివిధ గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను ఎంపికచేయాలని వేలేరు మండల స్పెషల్ఆఫీసర్ మల్లయ్య, తహశీల్దార్ హెచ్ కోమి అన్నారు.బుధవారం వేలేరు మండలకేంద్రంలోని రైతువేదికలో ఎంపిడిఓ లక్ష్మి ప్రసన్న ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅథిధులుగా హాజరై మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలను గ్రామపంచాయితీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లకు,టెక్నికల్ అసిస్టెంట్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడుతూ ఈనెల 21నుండి 25 వతేదీవరకు మండలంలోని వివిధగ్రామాలలో గ్రామసభలు నిర్వహించి రాష్ట్రప్రభుత్వం అమలు చేయనున్న రైతుభరోస,కొత్తరేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోస,ఇందిరమ్మ ఇండ్లు,ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై నిర్దేశించిన భూములను,మైనింగ్ భూముల వివరాలు సేకరించడంతోపాటు ఉపాధిహామీ జాబ్ కార్డులో ఆధార్ కార్డు నమోదు చేసుకొని 2023..2024 కాలపరిధిలో జాతీయగ్రామీణఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులు పనిదినాలు కలిగి ఉండాలని అన్నారు.మండలంలోని గ్రామాలలో మండలఅధికారులు గ్రామసభలకు ఇందిరమ్మ కమిటీలను ఆహ్వానించి ఇందిరమ్మ కమటీలద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు.కార్యక్రమంలో మండలస్పెషల్ ఆఫీసర్ మల్లయ్య,ఎంపిడిఓ లక్ష్మి ప్రసన్న,ఎంఆర్ఐ కోమి,ఎంపిఒ విమల,ఎంఇఒ చంద్రమౌళి,పశువైద్యఅధికారులు నోముల రణధీర్‌రెడ్డి,స్రవంతి,గ్రామపంచాయితీ కార్యదర్శులు,టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలి

### స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** రాష్ట్రంలోని రైతులకు మంచి చేశాలా. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. మంగళవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి ఉత్సాహంగా ఎమ్మెల్యే పతంగులు ఎగరవేశారు. సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. రైతుల పక్షపాతి అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా మోసం చేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సిడిసీ చైర్మన్ విజేందర్ రెడ్డి పట్టణ కార్యదర్శి నర్సింలు, జీవీ శ్రీనివాస్ విఠల్, శ్రవణ్ రెడ్డి, వాజీత్, అజీమ్, చింటు తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ విజేతలకు బహుమతులు ప్రదానం

**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** మండలంలోని బహిరన్ దిబ్బలో బుధవారం నిర్వహించిన వాలి బాల్ క్రీడలో పలుగ్రామాల క్రీడాజట్లు పాల్గొన్నాయి. అల్లాదుర్గం ఎస్సై ప్రవీణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వాలీబాల్ క్రీడను ప్రారంభించారు. ఉత్కంఠగా కొనసాగిన ఈ ఆటలో మొదటి స్థానంలో బహిరన్ దిబ్బ జట్టునిలిచింది. రెండవ స్థానంలో రేగోడు మండలం లోని ఆర్ ఇటిక్యాల జట్టు నిలిచింది, విజయం సాధించిన ఇరుజట్లకు గ్రామపెద్దల సమక్షంలో క్రీడా నిర్వాహకులు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న గ్రామానికి చెందిన బోయిని జనార్ధన్ క్రీడాకారుల నుద్దేశించి మాట్లాడుతూ, శారీరక దేహ దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో తోడ్పడుతాయని, అలాగే యువత చెడు వ్యసనాలకు అలవాటై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నప్ప, ప్రభు మాట్లాడుతూ, ఆటల్లో గెలుపు ఓటములు సహజమని అన్ని జట్ల క్రీడా కారులు అద్భుతమైన ఆట తీరును కనబరిచారని, క్రీడాకారులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరప్ప, నరసప్ప, మధు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి పండుగ

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మండలంలోని వివిధ గ్రామాల్లో సంక్రాంతి పండుగ ఉత్సవాలు ప్రజలు మూడు రోజులపాటు ఆనంద ఉత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. పండుగ పురస్కరించుకొని కొత్త బట్టలు ధరించి చిన్న పెద్ద తేడా లేకుండా గాలిపటాలు ఎగరవేసి పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు.సంక్రాంతి సందర్భంగా వాలీబాల్ పోటీలు మండల పరిధిలోని గడి పెద్దాపూర్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామ స్థాయి వాలీబాల్ నిర్వహించారు. ఈ పోటీలో పది టీంలు పాల్గొనగా విజేతలుగా నిలిచిన జట్లకు గ్రామ పెద్దలు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జోగినాథ్, విట్టల్ రెడ్డి, దుర్గారెడ్డి, కృష్ణ గౌడ్ రజనీకాంత్, సాయి కిరణ్, ప్రభాకర్ ,సత్యనారాయణ, సాయి ప్రసాద్. విట్టల్, సాయిలు కిష్టయ్య రవి నరసింహ రాజు తో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలో పేదల సంక్షేమానికి పెద్దపీట

### డిసిసి అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్:** పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వర్గల్ మండల కేంద్రంలో రూ 25 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్, మాజీ జెడ్పిటిసి ప్రభుదాస్ గౌడ్, మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణతో కలిసి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలు అమలు చేస్తుండగా, త్వరలోనే అర్హులైన పేదలందరికీ ఇంటి నిర్మాణాలు చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అన్నదాతను ఆర్థికంగా ప్రోత్సహిస్తుండగా, పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు నేరుగా కొనుగోలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందని తెలిపారు. రూ.2 లక్షల పంట రుణ మాఫీని ఏకకాలంలో వర్తింపజేసి రైతులను రుణ విముక్తి చేసిన సీఎం రేవంత్ రెడ్డికి రుణపడి ఉండాలని కోరారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రూ.500 కే వంట గ్యాస్ సిలిండర్ పంపిణీ, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ సరఫరా, రూ 5 లక్షల వ్యయంతో ఇంటి నిర్మాణం వంటి సాహసోపేత నిర్ణయాలతో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో ముందుకెళ్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, నాయకులు గజ్వేల్ ప్రవీణ్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బాల్ రెడ్డి, మహేందర్ గౌడ్, కిషన్ గౌడ్, గణేష్, ఎల్లారావు, రమేష్ ముదిరాజ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ చెక్కు పంపిణీ



**ప్రజాపక్షం/చిట్యాల:** మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన మామిడి చెట్టు అనూషకు అనారోగ్యం బారిన పడి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందగా ప్రభుత్వం నుండి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు కాగా బుధవారం స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్ గోపాలపురం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి 18 వేల రూపాయల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కును అనుషకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నీలం కుమారస్వామి, గోవింద భద్రయ్య, గోల్కొండ సతీష్, నీలం మహేందర్, నరేష్, రాకేష్, కుమార్, భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు

**ప్రజాపక్షం/టేకుమట్ల:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలను పురస్కరించుకొని ధ్రస్కరించుకొని మండలంలో వెలిశాల గ్రామంలో సాంస్కృతిక కళాకారుల సంఘం మైస ఎర్రన్న ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రయాణాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి సెల్ ఫోన్ మాట్లాడుతూ, డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్టేక్, ట్రాఫిక్ రూల్స్ తప్పకుండా పాటించాలి అని వాటి వలన జరిగే ప్రమాదలగురించి సాంస్కృతిక కళాబృందంతో పాటల ద్వారా వివరించారు. డయల్ 100 నెంబర్ ప్రాముఖ్యత గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిర్రు మహేందర్,దుప్పటి రవి, కందిగట్ల విజయ్ కుమార్, మాంకాల యాకూబ్, ఎండి ఖలీల్ పాషా, కొండపర్తి స్వప్న, కంచర్ల శ్యామల, బండారి అనిత, గడ్డం రజిత, ఏనుగు మౌనిక, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల మండలంలోని కుందనపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అరకొండ రాజయ్య సోదరుడు ఆరకొండ మదనయ్య గుండెపోటుతో మృతి చెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పారీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ మృతదేహం వద్ద నివాళులర్పించి, మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట మండల ప్రధాన కార్యదర్శి పొన్నం సాంబయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు పంజాల రవి, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆరకొండ క్రాంతి, మాజీ సర్పంచ్ ఆరకొండ రాజయ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత రక్త దాన శిభిరం

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఉదయం 9 నుండి 2 గంటల వరకు ఉచిత రక్త దాన శిభిరం ఏర్పాటు చేయనున్నట్లు కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాదికారిణి డాక్టర్ సుస్మిత ఒక ప్రకటనలో తెలిపారు. రక్తదానం చేసే దాతలు ఉచిత రక్తదాన శిభిరంలో పాల్గొనాలని ఆమె స్థానికులకు కోరారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి

### స్థానిక ఎస్సై గన్నమనేని శ్రవణ్ కుమార్



**ప్రజాపక్షం/చిట్యాల:** మండలంలోని గోపాలపురం గ్రా మంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఏర్పా టు చేసిన మండల స్థాయి కబడ్డీ ఆటల పోటీలు విజయవంతంగ మంగళవారం ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై గన్నమనేని శ్రవణ్ కుమార్ హాజరై గెలుపొందిన క్రీడాకారుల కు మొదటి బహుమతి గోపాలపురం టీంకు రూ 10 వేల16 లురెండవ బహుమతి చల్లగరిగ కు రూ.5 వేల 16ల తో పాటు బహుమతులు అందించారు. ఎస్సై మాట్లాడుతూ, ఆట లు మానసిక ఉల్లాసంతో పాటు శారీర ధూడత్వానికి దోహదపడతాయని విద్యార్థులు యువకులు క్రీడలతోపాటు చదువులో కూడా మంచి ప్రతిభను కనబరచాలని ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల కు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని తెలిపారు. ఈ క్రీడలకు సహకరించిన గ్రామానికి చెందిన దాతలు ప్రజాపక్షం రిపోర్టర్ కాత్రేవుల ఐలన్న, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు గొర్రె శశికుమార్, తీర్తల సుధాకర్,తణుకు శ్రీనివాస్ తదితరులు సహకరించారు. ఆటల పోటీల ను విజయవంతం చేయడానికి కృషి చేసిన గ్రామ పెద్దలు యువకులు గ్రామస్తులు క్రీడా నిర్వాహక కమిటీ ఆర్గనైజర్స్ కోడూరి తరుణ్ వర్మ, కోరుకొప్పుల వెంకటేష్, తౌటు పవన్, పనస చందు, నీలం శాంతి కుమార్, కోడూరి రాజు, కొండ సాయి కిరణ్, నీలం తరుణ్ మండల స్థాయిలో ఇతర గ్రామాల నుండి వచ్చిన క్రీడాకారులు యువకులు గ్రామాల ప్రజలకు, గోపాలపురం గ్రామ పెద్దలకు గ్రామ ప్రజలకు కబడ్డీ ఆటల నిర్వాహక కమిటీ కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.

## కాళేశ్వరంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలో మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రమ్య రాజబాపు ఆధ్వర్యంలో బుధవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాళేశ్వరం ఎస్ఐ చక్రపాణి మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, పట్టుదలతో నైపుణ్యం పెంచుకుని రాష్ట్ర స్థాయిలో కన్న ఊరికి గుర్తింపు తేవాలని అన్నారు. అనంతరం క్రికెట్ టీం సభ్యులకు కరచాలనం చేసి క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి మేంగని అశోక్, కాళేశ్వరం మాజీ ఎంపీటీసీ రేవెల్లి మమత, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గందెసిరి సత్యనారాయణ, మధుసూదన్ కాంగ్రెస్ శ్రేణులు శనిగరం శ్రీనివాస్ రెడ్డి, సంపత్, కంకనాల బాపు,వలీ హైదర్ యూత్ నాయకులు షకీల్, అరుణ్, సంతోష్, ఫరీద్, బాబా తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పర సంఘం మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండల ఉప్పర సంఘం నూతన కమిటీనీ ఉప్పర సంఘం అడ్‌హాక్ కమిటీ కన్వీనర్ కురిమిళ్ల కుమార స్వామి,జిల్లా మాజీ అధ్యక్షుడు ఎంజాల రమేష్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షునిగా పోలంపెల్లి శ్రీనివాస్,అధ్యక్షునిగా జూకంటి సురేష్,ఉపాధ్యక్షులుగా కుడుపాక కృష్ణ,కానిగంటి కిరణ్, ప్రధాన కార్యదర్శి జూకంటి రాజెందర్,కోశాధికారి జూకంటి సందీప్ కుమార్,సంయుక్త కార్యదర్శి ఆయిలి సాంబమూర్తి,పోతుల రాకేష్,ప్రచార కార్యదర్శిగా మస్క రాజశేఖర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు జూకంటి సురేష్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో అవకాశం కల్పించిన సంఘం పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.సంఘం పెద్దు తనపై నమ్మకంతో తనుకు ఇచ్చిన బాధ్యతను పెద్దల సలహాలు సూచనల మేరకు సంఘం అభివృద్ధి పాటుపడతానని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రాజన్న,తదితరులు పాల్గొన్నారు.

## గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** క్రీడాకారులు క్రీడలలో గెలుపోటములు సమానంగా స్వీకరించాలని ఎస్ఐ రాంచరణ్ అన్నారు. మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా బజ్జూరి మణికాంత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా క్రీడాకారులను వారు పరిచయడం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పుల్ల మోహన్ రావు టాస్ వేసి క్రీడలు ప్రారంభించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ క్రీడలు స్నేహపూర్వకంగా నిర్వహించుకోవాలన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం కలుగుగుందన్నారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ నిర్వాహకులు బజ్జూరి మణికాంత్, మాజీ ఎంపీటీసీ జ్యోతి యాకయ్య, రొడ రాజు, మామిడాల మధుబాబు, బైర రవి, ఎండీ మూజిబు, మాజీ వార్డు మెంబర్ కుక్కల సారంగపాని, సింగారపు రమేష్, మెరుగు రాజు, దాంశెట్టి సోమేశ్వర్, రేవూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాయావతి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బెహెంజి కుమారి మాయవతి 69వ జన్మదిన వేడుకలు రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ఆదేశాల మేరకు బహుజన్ సమాజ్ పార్టీ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బస్టాండ్ బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బెహెంజి కుమారి మాయావతి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షులు కోగిల అజయ్‌కుమార్, జిల్లా నాయకులు రవి రాజ్, కిరణ్, సాంబయ్య, కుమార్, ప్రశాంత్, మల్లేష్, రాకేష్, రమణాచారి, సమ్మయ్యగౌడ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కొడకండ్ల:** బీఎస్పీ పార్టీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం, బెహన్‌జీ కుమారి మాయావతి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. బుధవారం మండల కేంద్రంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు వేల్పు గొండ కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించిన జన్మదిన వేడుకలలో జిల్లా ఉపాధ్యక్షులు రాపాక శ్రీశైలం పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు ఈదునూరి ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో అత్యధిక సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలు గెలుచుకుని బెహన్‌జీ మాయావతికి పుట్టిన రోజు కానుకగా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చింత గణేష్, నియోజకవర్గ కార్యదర్శి మల్లిఖార్జున్, నాయకులు ప్రేమ్‌సాగర్, కుమార్, కిరణ్, ప్రసాద్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై సుధాకర్‌ను సన్మానించిన ప్రజాప్రతినిధులు

**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై దాసరి సుధాకర్ ను బుధవారం ధ్ధ వారం మాజీ జడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోతే రాజమౌళి, కాంగ్రెస్ నాయకులు కూర వెంకట్రాజిరెడ్డి, చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపెల్లి కిరణ్ రావు, కాంగ్రెస్ నాయకులు తోటగట్టయ్య, బండి రవి, ఏనుగు లచ్చిరెడ్డి, బిక్కినేని సంపత్ రావు, సంగి రవి, గంధం సారయ్య, అడగని రామారావు, చింతలపల్లి స్వామి రావు, గునిగంటి మహేందర్, మారం రామ్ రెడ్డి, లద్దులూరి ఐలయ్య, జంగపల్లి సారయ్య, బిక్కినేని సర్వోత్తమ్ రావు, ఎలా బోయిన రాజేందర్, వంగ ప్రభాకర్, పొన్నమనేని ప్రవీణ్ రావు, సర్వోత్తమ్ రెడ్డి, బోండ్ల మహేష్, ఈర్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## టేకుమట్ల నూతన ఎస్సైగా సుధాకర్

**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్ల ఎస్ఐ గా దాసరి సుధాకర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. బదిలీల్లో భాగంగా ఎస్సైగా పనిచేస్తున్న గోగికారి ప్రసాద్ బదిలీపై వెళ్లగా భూపాలపల్లి లో ఎస్సైగా పనిచేస్తున్న సుధాకర్ ధ్ధాకర్ బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుధాకర్ మాట్లాడుతూ, మండలంలో శాంతిభద్రతల అదుపులకు కృషి చేస్తానని తెలిపారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీలు అభినందనీయం

**ప్రజాపక్షం/చిట్యాల:** మండలంలోని గోపాలపురం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామంలో అడపడుచులకు ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని గ్రామంలోని పలువురి జ్ఞాపకార్థాలతో కీ।। శే: పాలిక అలంకార్ తడుక కనకరాజం, అరేల్లి ఓదేలు, ఏరుకొండ కృష్ణ మూర్తి, ఏరుకొండ కుమారస్వామి, చర్లపల్లి సుప్రజ గార్ల జ్ఞాపకార్థం ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని వారి కుటుంబ సభ్యులు నిర్వహించగ మంగళవారం స్థానిక ఎస్సై గన్నమనేని శ్రావణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో ముగ్గులతో మహిళ సందడి సంతోషకరమైన వాతావరణంలో కనిపిస్తుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం విజేత లైన విద్యార్థినీలకు మహిళా మణులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు గొర్రె సతీష్ కుమార్, ప్రజాపక్షం రిపోర్టర్ కాత్రేవుల ఐలయ్య, ఏరుకొండ రఘు, పోశాల రాజు, బాలిక బన్నీ, దూడపాక సుమన్, ఏకు ప్రవీణ్, శ్రీ పెల్లి అనిల్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బగలాముఖి శక్తిపీఠంలో రూ. 30 లక్షలతో యజ్ఞశాల

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం శివ్వంపేటలోని శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో అమ్మవారి ఉపాసకులు శ్రీశాస్త్రుల లక్ష్మీవేంకటేశ్వరశర్మ దంపతులు అమ్మవారి అనుగ్రహాశీస్సులతో శృంగేరీ ఉభయ జగద్గురువుల అనుగ్రహాశీస్సులతో తమ స్వంత నిధులు రూ. 30 లక్షల రూపాయలతో యజ్ఞశాల నిర్మించుటకు సంకల్పించి బుధవారం శిలాన్యాసము చేయడము జరిగింది. అదేవిధంగా దేవాలయం వద్ద సిసి రోడ్డు నిర్మించుటకు ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో శివంపేట గ్రామ పురోహితులు శాస్త్రులపురుషోత్తమ శర్మ, ముసునూరి రమ్యా అయ్యప్ప దంపతులు, స్థలదాత పబ్బారమేశ్ గుప్త, తాజామాజీ జెడ్పిటిసి పబ్బామహేశ్ గుప్త, తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ కొడకంచి సుదర్శన్ గౌడ్, శక్తిపీఠం కార్యనిర్వహకులు, సూర్యకుమార్ గౌడ్, శిల్పిశ్రీ వాణీ బాలసుబ్రహ్మణ్యం, తాజా మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్, వార్డు సభ్యులు వంజరి కొండల్, కొవ్వూరి వెంకటేష్, బాసంపల్లి పోచ గౌడ్, పంబాల సంతోష్, మరియు గ్రామస్తులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, హరి శంకర్ గౌడ్, దొడ్ల అశోక్, పంబాల విట్టల్, వంజరి శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో బిఎస్పి నేత చెప్పాల ప్రభాకర్ మృతి

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** బీఎస్పీ సీనియర్ నాయకుడు చెప్పాల ప్రభాకర్(50)గుండెపోటుతో మంగళవారం మృతిచెందారు. భీమదేవరపల్లి మండలం ధర్మారం గ్రామానికి చెందిన ప్రభాకర్ 30 ఏళ్లుగా బహుజన సమాజ్ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ హుస్నాబాద్, హుజురాబాద్ ప్రాంతంలో పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేశారు. ప్రభాకర్ భార్య జ్యోతి గత ఏడాది అనారోగ్యంతో కన్నుమూయగా గత ఆరు నెలల క్రితం ప్రభాకర్ గుండె శాస్త్ర చికిత్స చేయించుకున్నారు. మంగళవారం గుండెనొప్పి రాగా ముల్కనూరులోని ప్రయివేటు ఆసుపత్రిలో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, సిద్ధిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కెడం లింగమూర్తి, నాయకులు కవ్వ లక్ష్మారెడ్డి, దేగల సారయ్య తదితరులు ప్రభాకర్ అంతిమ యాత్రలో పాల్గొని నివాళులర్పించారు.

## తప్పులు దొర్లకుండా లబ్ధిదారుల ఎంపిక చేయాలి

**ప్రజాపక్షం/సంగెం:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, రైతు భరోసా పథకాల్లో తప్పులు దొర్లకుండా సర్వే చేపట్టాలని తహసీల్దారు రాజ్‌కుమార్, ఎంపీడీఓ రవీందర్ సూచించారు. బుధవారం మండల కేందరలో రైతు వేదికలో సన్నాహక సమావేశం పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ గ్రామాల ప్రత్యేకాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు రాజ్‌కుమార్, ఎంపీడీఓ రవీందర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి నుంచి 24 వరకు సర్వే పూర్తి చేసి రెవెన్యూ గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటుచేసి లబ్ధిదారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీ సభ్యులకు సమాచారం ఇవ్వాలన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ యాకయ్య, సాయిరాజ్, రోహిణి, రమేశ్, హైమద్, రాజు తదితరులు పాల్గొన్నారు.


## అన్నారం యాకూబ్ షా వలి దర్గాకు చాదర్ పంపిన చల్లా ధర్మారెడ్డి

**ప్రజాపక్షం/దామెర:** అన్నారం షరీఫ్ ఉర్సు ఉత్సవాల సందర్భంగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారి స్వగృహం నుంచి యాకూబ్‌షా వలి దర్గాకు చాదర్‌ను జిల్లా మైనార్టీ నాయకుల ద్వారా పంపించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. అన్నారం షరీఫ్ దర్గా మత సామరస్యానికి ప్రతీక. యాకూబ్ షా వలి ఆశీస్సులతో అందరూ సోదరభావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షుడు నయీమొద్దీన్, దామెర మాజీ వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, జిల్లా మైనార్టీ నాయకులు జలాలొద్దీన్, ఇస్మాయిల్, సంగెం మాజీ కోఆప్షన్ మన్సూర్‌అలీ, షకీల్, సలీమ్, ఆరీఫ్, అమీనాబీ, కరీమాబీ, ఆత్మకూరు, దామెర మండలాధ్యక్షులు సంజీవరెడ్డి, గండు రాము, పెద్దాపురం సొసైటీ ఛైర్మన్ బొల్లు రాజు, కొగిలివాయి ఎంపీటీసీ కిరణ్, మాజీ సర్పంచ్ రఘుపతిరెడ్డి పాల్గొన్నారు.

# నామినేటెడ్ పోస్టుల భర్తీ ఎప్పుడు..?

### కాంగ్రెస్ పార్టీ నాయకుల ఎదురుచూపు
### ఏడాదిగా పార్టీ నాయకుల్లో అసంతృప్తి

**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులలో నామినేటెడ్ పోస్టుల భర్తీపై ఆందోళన నెలకొంది. గత ఎన్నికలలలో పార్టీ తరుపున ఎమ్మెల్యేలుగా గెలిపించేందుకు అహర్నిశలు కష్టపడిన కాంగ్రెస్ నాయకులు నేడు అసంతృప్తిగా ఉన్నట్లుగా జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో ఉన్న ప్రజలు.. గ్రేటర్ వరంగల్ పరిధిలోని పలు డివిజన్లలో ఉన్న ప్రజలు చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటి పోయినప్పటికీ కాంగ్రెస్ నాయకుల చేతికి ఒక్క పైసా పని రాలేదని నిరాశ చెందుతున్నట్లు కాంగ్రెస్ నాయకులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అంతే కాకుండా నామినేటెడ్ పోస్టులు ఊసేలేదని, దీంతో ఆయా నియోజకవరాయగలలో క్యాడర్ ఎమ్మెల్యేల తీరుపై అసహనంగా ఉన్నట్లు తెలిసింది. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌తోపాటు ఇతర చోట్ల ఉన్న వ్యవసాయ మార్కెట్లు, దేవాలయ కమిటీలు, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్, ఇతర జిల్లాస్థాయిలో కీలకమైన నామినేటెడ్ పోస్టుల భర్తీపై ఎమ్మెల్యే ఆసక్తి చూపడంలేదని కేడర్ అసంతృప్తిని వ్యక్తపరుస్తున్నారు. అలాగే రాజకీయాలనే వృత్తిగా నమ్ముకొని వందలాది మంది ద్వితీయ శ్రేణి నాయకులు ఉన్నారు. పదేళ్లు అధికారానికి దూరంగా ఉండి ఆర్థికంగా మానసికంగా వారిని నమ్ముకున్న ప్రజలకు ఎలాంటి సహాయ సహకారాలు అందించకపోవడంతో సొంత డబ్బులతో ఉడుత భక్తిగా ఖర్చులు పెట్టుకొని నష్టపోయిన నాయకులు ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఏదో ఒకటి పదవి దక్కుతుందనే ఆశతో ఉన్న నేతలు ఇటు నామినేటెడ్ పదవులు రాక అటు చేసేందుకు చేతుల్లో పనులు లేక అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నప్పటికీ ఏం ప్రయోజనం అని గుసగుసలాడుకుంటున్నారు. జిల్లా కేంద్రమైన హనుమకొండ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని నాయకులు నామినేటెడ్ పదవుల కోసం ఎధురు చూడగా ఇటీవల వారికి నిరాశే ఎదురయింది. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి గతంలో బీఆర్ఎస్ హాయాంలో బీఆర్ఎస్‌లో ఉన్న నాయకునికే ఈసారి కూడా ఇచ్చారు. దీంతో ఒరిజినల్



కాంగ్రెస్ నాయకులలో అసహనం నెలకొంది. ఇక ఎస్సీ నియోజకవర్గమైన వర్ధన్నపేట నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయకపోవడంతో క్యాడర్‌లో ఆందోళన వ్యక్తం అవుతున్నట్లు ఆయా గ్రామాల్లో ఉన్న వాట్సప్ గ్రూపుల్లో చర్చించుకుంటున్నారు. రాష్ట్రస్థాయి నాయకులకు నామినేటెడ్ పదవులను ఇచ్చి ఎమ్మెల్యేల గెలుపు కోసం కిందిస్థాయి నుంచి పనిచేసిన తమకు మొండిచేయి ఏమిటని ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తు తమ మనస్సులో మాటను చెప్పకనే చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆశను స్థానిక ఎమ్మెల్యే ఎప్పుడు నెరవేరుస్తాడో అని కాంగ్రెస్ నాయకులు ఎదురుచూస్తున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న పరకాలలో కూడా గతంలో పార్టీ కోసం పని చేసిన నాయకులను కాదని వేరే వారికి నామినేటెడ్ పదవలను కట్ట బడుతున్నారన్న విమర్శలను ఎధుర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిజమైన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులలో అవకశం కల్పించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## వైభవంగా మల్లూరు నృసింహుని వరపూజ మహోత్సవం

**ప్రజాపక్షం/మంగపేట:**మంగపేట మండలం మల్లూరులో శ్రీ హేమచల శ్రీ లక్ష్మి నృసింహస్వామి చెంచులక్ష్మి, ఆదిలక్ష్మి అమ్మవార్ల వరపూజ మహోత్సవం మల్లూరులో రామాలయ ప్రాంగణం విశ్రాంతి మండపం వద్ద అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవాదాయ, ధర్మదాయ శాఖ ఆలయ ఈఓ ఆధ్వర్యంలో భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయ ఉప ప్రధాన అర్చక బృందం అమరావది మురళి కృష్ణమాచార్యలు ప్రధాన అర్చకులు కైంకర్యం రాఘవచార్యులు మక్కామల రాజశేఖర్ వర్మ ఆధ్వర్యంలో మకర సంక్రమణ ఉత్తరాయణ కాలం మంగళవారం రాత్రి 7 గంటల నుండి 8.30 గంటల మధ్యలో హేమాచల శ్రీ లక్ష్మి నృసింహస్వామి మహా వరపూజ మహోత్సవం నిర్వహించారు. సంక్రాంతి పర్వదినాన నిర్వహించే స్వామివారి వరపూజ కార్యక్రమానికి మండలంలో అధిక సంఖ్యలో భక్తులు హాజరుకాగా తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క తనయుడు సూర్య ముఖ్య అతిథిగా హాజరై శ్రీ లక్ష్మి నృసింహస్వామి చెంచులక్ష్మి ఆదిలక్ష్మి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. మల్లూరు గ్రామంలో జరిగిన వరపూజ మహోత్సవంలో భక్తుల తాకిడికి గ్రామమంతా సందడితో మినీ జాతరల తలపించి హరినామ స్మరణతో మల్లూరు గ్రామం మార్మోగింది. స్వామివారి వరపూజ మహోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు అల్లర్లు గొడవలు జరగకుండా స్థానిక ఎస్ఐ టివిఆర్ సూరి ఇద్దరు ట్రైనింగ్ ఎస్ఐలతో సహా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో శ్రవణం సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు మైల జయరాం రెడ్డి, చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు , అయ్యోరి యాణయ్య, పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, మురుకుట్ల నరేందర్, ఎర్రంగాని సురేష్, ముత్తినేని ఆదినారాయణ, బొల్లికొండ యాదగిరి, జంగం భానుచందర్, అర్చకులు పవన్ కుమారాచార్యులు, రాజీవ్ శర్మ, ఈశ్వర్ చంద్ శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విప్లవ కార్మిక సంఘాల విలీన సభను జయప్రదం చేయాలి

**ప్రాజాపక్షం/ నర్సంపేట :** భారత కార్మిక సంఘాల సమైఖ్య రెండు ఐఎఫ్టియులు ఈనెల 18వ తారీఖున భద్రాద్రి కొత్తగూడెం లో విలీన సభను జరుపుతున్నాయని ఈ సభను నేటి కార్మిక వర్గం విజయవంతం చేయాలిని నర్సంపేట ఐఎఫ్టియు ఏరియా కమిటీ అధ్యక్షులు బరిగల కుమార్ ,గొర్రె ప్రదీప్ లు పిలుపునిచ్చారు. స్థానిక న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన పోస్టల్ ను బుధవారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు నాయకులు మాట్లాడుతూ భారత కార్మిక వర్గంలో ఐఎఫ్టియుకు ఒక చారిత్రక నేపథ్యం ఉందని 1978లో ఏర్పడినటువంటి ఐఎఫ్టియు నాటి నుండి నేటి వరకు కార్మిక వర్గ సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తుందని తన చరిత్రను ఎన్నో విజయాలను సాధించిందని ప్రస్తుతం పాలకవర్గాలు వ్యతిరేక విధానాలను ఎండ కడుతూ కార్మిక వర్గాన్ని సంఘటితం చేస్తుందని సంఘటిత అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ వస్తుందని దేశవ్యాప్తంగా గుర్తింపు కలిగిన సంఘాలు కార్మిక వర్గానికి చేస్తున్న ద్రోహాన్ని వ్యతిరేకిస్తూ బలమైన కార్మిక బలమైన కార్మిక వర్గ విప్లవోద్యమా నిర్మాణానికి కృషి చేస్తుందని అన్నారు. నేడు కార్మిక వర్గం దేశంలో అధికారం ఉన్నటువంటి పాలక వర్గ పార్టీలో అనుసరిస్తున్న దోపిడి విధానాల మూలంగా కార్మిక వర్గం దిక్కుతోచని స్థితిలో ఉన్నదని అటువంటి కార్మిక వర్గానికి చేయూతనివ్వాల్సిన అవసరం విప్లవ కార్మిక వర్గం మీద ఉందని అందుకు కార్మిక వర్గం ఐ ఎఫ్ టి యు పక్షాన నిలబడి ఉండాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరుణ్ అశోక్, గొర్రె ప్రదీప్ ,శివ కుశ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతీ సంప్రదాయాలకు నిదర్శనం ముత్యాల ముగ్గులు

**ప్రజాపక్షం/రాయపర్తి:** సంస్కృతి సంప్రదాయాలకు ముత్యాల ముగ్గులు నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, సంస్కృతిక విలువలు సాంప్రదాయ కళారూపాలను ప్రోత్సహించడం సమాజంలో సానుకూలతను పెంచుతుందని, ముఖ్యంగా మహిళల సృజనాత్మకతకు ప్రోత్సాహం కల్పించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. కళారూపాల సంరక్షణ ముత్యాల ముగ్గుల వంటి భారతీయ సంప్రదాయ కళల ప్రాధాన్యతను గుర్తించి, భవిష్యత్ తరాలకు అవగాహన కల్పించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని వారు పేర్కొన్నారు. సమాజ సేవలో భాగస్వామ్యం హనుమాడ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న ఈ ప్రయత్నం ఇతరులకు ప్రేరణగా నిలుస్తుందని, సామాజిక సేవలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి సోమేశ్వర్ స్వామి ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు, మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటేలా పండుగ సంబరాలు

**ప్రజాపక్షం/నెక్కొండ:** గత కొన్ని సంవత్సరాల క్రితం హిందూ, ముస్లిం, క్రిస్టియన్, ఏ మతానికి సంబంధించిన పండుగలు వచ్చిన డబ్బులు ఉన్నవారు, యువజన సంఘాల వారు, రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులు, గ్రామాలలోని ప్రధాన కూడళ్ళలో బ్యానర్లు కట్టేవారు. కొన్ని సంవత్సరాల అనంతరం ఫ్లక్సీలు కడుతూ వచ్చారు ప్రజానీకం . కానీ 2025 సోమవారం జరిగిన మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని స్మార్ట్ ఫోన్లలో ఎవరైనా సరే వారి ఫోటోలు వారికి తోచిన విధంగా కవితలు రాస్తూ పండుగ శుభాకాంక్షలు గ్రూపులలో పెట్టడంతో వేలాది మెసేజ్లు గ్రూపులలో ఫార్వర్డ్ కావడంతో స్మార్ట్ సెల్ ఫోన్లు వినియోగదారుడు చార్జింగ్ అయిపోయి ఇబ్బందులు పడిన సందర్భాలు కూడా ఈరోజు చాలామంది చవి చూశారు. ఎలాంటి ఖర్చు లేకుండా అందరికీ పండుగ శుభాకాంక్షలు సెల్ ఫోన్ల ద్వారా రంగురంగుల, చిన్నచిన్న కవితల, సమూహంతో ఒకరికి ఒకరు పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మనిషి కంప్యూటర్ యుగంలో విహరిస్తున్నాడు అనడానికి ఇది ఒక నిదర్శనం.

## క్రషర్ లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ ఉమ్మడి జిల్లా లోని క్రషర్లలో తప్పనిసరి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మైనింగ్ డైరెక్టర్ హైదరాబాద్ నుండి ఆదేశాలు జారీ చేశారు. ఈ కెమెరాలు జనవరి 15 లోపు ఏర్పాటు చేసుకోవాలని మైనింగ్ ఏడి తెలిపినారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన క్రషర్ యజమానులు సీసీ కెమెరాలు ఐడి పాస్వర్డ్ మైనింగ్ ఏడి ఆఫీసులో ఏడి లేదా ఆర్ఐ కి ఇవ్వాలని ప్రభుత్వ ఆదేశాలు. ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించిన క్వారీ లైసెన్సులు రద్దు చేస్తారని హెచ్చరించారు. తప్పనిసరిగా క్రషర్ యజమానులు సీసీ కెమెరాలు క్లస్టర్లలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ఆదేశాలు. అలాగే క్రషర్లలో రాయాలిటీ ప్రభుత్వం విధించిన సుంకం చెల్లించకుండా కంకర కొందరు యజమానులు అమ్ముతున్నారని, అలాగే ప్రభుత్వానికి ట్యాక్సీలు కట్టకుండా నిబంధాలకు విరుద్ధంగా రాత్రి వేళలో క్రషర్ నడుపుతూ తెల్లవారిసరికి కంకర మొత్తం ఇతర ప్రాంతాలకు తరలిస్తూ (డంపు) చేస్తున్నారని ఇలా ప్రభుత్వ నికి నష్టం కలిగిస్తున్న కొందరు క్రషర్ యజమానులకు మైనింగ్ అధికారుల హస్తం ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసోసియేషన్ బాధ్యులు సైతం హెచ్చరించిన క్రషర్ యజమానులు అసోసియేషన్ మాటలను పెడచెవిన పెడుతున్నారని, ఇలా అయితే బాగుండదని ఇలా రాయల్టీ చెల్లించకుండా జీరో లో కంకర అమ్ముతున్న క్రషర్ యజమానులపై రాష్ట్ర స్థాయి మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్టు పలు వర్గాల ప్రజలు నాయకులు తెలిపారు.